# ఏమంటోయ్. ఒక మాట!

—మన్నెం శారద

రాత్రి పదకొండు గంటలవుతోంది.

విజయ వీధి గడపమీద కూర్చుంది.

ఎదురింట్లో దీపాలు ఆరలేదు. ఉండి వుండి కిలకిల నవ్వులు వినిపిస్తున్నాయి. వాళ్ళ బెడ్ రూమ్ కిటికీ వీధివేపుకి వుంది. షట్టర్స్ మూసి లేవు.

విజయ రెండు కళ్ళూ కలిపి ఆ కిటికీమీద కేంద్రీకృతమై వున్నాయి. రాఘవరావుకి అకస్మాత్తుగా మెలకువొచ్చింది. పక్కన భార్య లేదు.

కంగారుగా లేచి లైటు వేసేడు.

లుంగీ బిగించుకుంటూ గబగబా బయట కొచ్చేసేడు.

బయట గడపమీద తాపీగా కూర్చుని, ఎదురింటివేపు గూఢచారి 116లా చూస్తున్న భార్యని చూసి వుసూరుమన్నది అతని ప్రాణం.

చుట్టూ చూసేడు. జనసంచారం లేదు ఎదురింట్లోతప్ప ఎక్కడా దీపాల్లేవు.

అర్ధరాత్రి కావొస్తుంది.

అతను అసహనంగా పిట్టూర్చేడు!

స్టీమింజన్ చప్పుడులాంటి భర్త నిట్టూర్పుకి వెనక్కి తిరిగి చూసింది విజయ. ఆ వెంటనే ఉత్సాహంగా "చూసేరా, ఎదురింట్లో భాగోతం" అంది.

రాఘవరావు ఎదురింటివేపు చూసేడు.

అక్కడతనికి భార్య వర్ణించినట్లుగా ఎలాంటి భాగోతం కనిపించలేదు. ఉండీ వుండి సన్నగా మాట్లాడుకొంటున్నట్లు శబ్దం, నవ్వు వినిపిస్తున్నాయి

"ఏముందక్కడ?" విసుగ్గా అడిగేడు రాఘవరావు.

"ఉష్!" అంది విజయ, భర్తని చప్పుడు చెయ్యొద్దని హెచ్చరించినట్లు.

రాఘవరావుకు పీకలదాకా కోపం వచ్చింది. లాగి లెంపకాయ కొడదామనుకొని నిగ్రహించుకున్నాడు.

రాఘవరావు మధ్యతరగతి కుటుంబంనుండి వచ్చినవాడు. అదేదో ఆఫీసులో యు.డి.సి.గా పని చేస్తున్నాడు.

అతనికి కాళ్ళూ చేతులతోపాటు రెండు కలలున్నాయి.

అందుకు నిదర్శనంగా అవి కనే కలలు వున్నాయి!

కలలన్నీ నిజం కావాలని రూలేం లేదు!

ఎవరి కలలైనాసరే నిజం చేసుకోవాలంటే దానికి డబ్బు తోడు కావాలని అప్పుడే ఆశలు వెయ్యి తగిలిన నిప్పులా ఇంచక్కా మండుతాయని రాఘవరావుకి తెలుసు.

ఆ మాటకొస్తే రాఘవరావు తల్లి జానకమ్మకి కూడ కలలున్నాయి. అయితే ఆవిడ కలలు వేరు!

రాఘవరావు పెళ్ళి పేరుతో బాగా కట్నం గుంజి, పెళ్ళిలేక యింట పడివున్న తిక్కల అక్కగారు త్రిలోచనని వదిలించుకోవాలని ఆమె ఆశ!

కూతురి పెళ్ళికి పోనూ ఏమైనా మిగిలితే రెండు పేటల చంద్రహారం చేయించుకుని, మెడలో వేసుకుని పొరుగింటి పేరిందేవమ్మలా తిరగాలని యింకో చిరు ఆశ!

ఈవిడ ఆశలు యిలా వుంటే రాఘవరావు కోరికలు మరోలా వున్నాయి. అందులో అమ్మాయి అందంగా వుండాలన్నది మామూలు కోరిక!

స్కూటరుమీద తిరగకపోతే పీడాపోయింది, మావగారిచ్చిన రాలీ సైకిలుమీద ఆఫీసుకెళ్ళాలని రాఘవరావుకు మహా సరదా!

ఈ విధంగా అమ్మా కొడుకులు సెపరేట్ సెపరేట్‌గా కలలు కని, కలిసి సంబంధాలు చూడ్డం మొదలెట్టేరు.

అలా ప్రారంభించిన వేటలో జానకమ్మకు బాగా నచ్చిన పెళ్ళికూతురుగా విజయ గెలిచింది.

రాఘవరావుమాత్రం గాలి తీసిన బెలూన్‌లా డీలాపడిపోయేడు.

తల్లి ముహూర్తం పెట్టించేస్తుంటే "అమ్మా, నాకా పిల్ల నచ్చలేదే." అంటూ గొణిగేడు.

"ఎందుకని?" ప్లాట్‌ఫారంమీదకొచ్చిన హౌరా మెయిల్‌లాగా గయ్‌మంటూ లేచింది జానకమ్మ.

రాఘవరావు ఓ క్షణం తల్లికి జవాబు చెప్పడానికి భయపడ్డాడు. రాఘవరావు పుట్టిన సంవత్సరానికే తండ్రి పోయేడు. తల్లి జానకమ్మ చదువుకున్నది కాకపోయినా వ్యాపారదక్షత తెలిసినది. అందుకే భర్త పేర వచ్చిన ప్రావిడెంటుఫండు వడ్డీలకి తిప్పి, పెన్షన్ డబ్బులతో కొడుకుని చదివించుకుంటూ, పెద్దరికపు పేరు సంపాదించిన పెద్ద కూతురుతో వెగ్గుకొస్తూ

రాఘవరావు ఓ క్షణం తల్లికి జవాబు చెప్పడానికి భయపడ్డాడు. రాఘవరావు పుట్టిన సంవత్సరానికే తండ్రి పోయేడు. తల్లి జానకమ్మ చదువుకున్నది కాకపోయినా వ్యాపారదక్షత తెలిసినది. అందుకే భర్త పేర వచ్చిన ప్రావిడెంటుఫండు వడ్డీలకి తిప్పి, కొడుకుని చదివించుకుంది



ఖాళీ సమయాల్లో పచ్చళ్ళు, వడియాలు పట్టి కాస్త వెనకేస్తూ సంసారం ఈడ్చుకొచ్చింది.

ఆ విధంగా తల్లీతండ్రీ తనే అయి నిలబడ్డ మగాడిలాంటి తల్లిని ఎదిరించడం చేతకాదు రాఘవరావుకి.

ప్రపంచం తెలియకనో, తల్లిచాటున పెరగటాన్నో కాస్త ఆడతనంగానే వుంటాడు రాఘవరావు.

అయితే అలాంటి బెంగ పెట్టుకోవక్కర లేకుండా అతనికి పదిహేనేళ్ళకి నూనూగు మీసాలు రావడంతో సమస్య తీరిందనిపించింది జానకమ్మకి. అయితే అతని నడకలో, మాటలో మాత్రం ఆడతనం వీడని ఛాయలా మిగిలిపోయింది.

రాఘవరావు తలొంచుకొని "ఆ పిల్ల ....ఆ పిల్ల .... ఆడపిల్లలా లేదు" అన్నాడు.

కొడుకు మాటలకి తల్లి భళ్ళున నవ్వేసింది.

ఆపైన "అదేం మాటరా నాయినా? ఆడపిల్లలా లేకపోవటం ఏవిటి?" అంది.

తల్లి నవ్వు చూసి ధైర్యం వచ్చింది రాఘవరావుకి.

"ఆ పిల్ల మాట్లాడుతుంటే మగాడి గొంతులా వుంది. జడ పిలకలా వుంది. నొసలు చూడు. ఎంత పెద్దదో. వడియాలు ఎండబెట్టొచ్చు. ఎక్కడా పూవును కందలేదు? గడకి చీరకట్టినట్లుంది! నాకు నచ్చలేదు" అన్నాడు.

జానకమ్మ కొడుకు మాటలకి ఓ క్షణం విస్తుపోయి మాట్లాడలేనట్లు చూసింది.

ఆ పైన తెప్పరిల్లి "అందాని దేవుండిరా వాజమ్మా! ఏవన్నా కొరుక్కుతింటామా? ప్రపంచంలో బతకటానికి కావల్సింది డబ్బు? డబ్బుంటే కోతిని కూడ సుందరాంగిగా చూపించొచ్చు! ఆ పిల్ల నాన్న మనం అడిగినా కట్నం యిస్తానన్నాడు పైపెచ్చు పిల్ల ఉద్యోగం చేస్తోంది రెండు చేతులా సంపా

దన; వెలతిరిగేటప్పటికి ఇద్దరూ కలిసి పని హేనొందలు కళ్ళచూడొచ్చు, అనవధిం మీద చెబుతున్నాను. కాదనకు నాయనా." అంది బ్రతిమలాడుతున్న ధోరణిలో.

ఆమె కళ్ళల్లో రెండు పేటల చంద్రహారం మెరుస్తోంది.

రాఘవరావుకి తల్లి మాటలు నచ్చలేదు.

"బొత్తిగా మగాడిలా వుంది" అన్నాడు గొణుగుతూ.

ఈసారి జానకమ్మకి బాగా కోపం వచ్చేసింది" ఆ మాటకొస్తే నువ్వు మగాడిలా వున్నావా? తల్లిని కాబట్టి అంటే బాగోదని చూస్తున్నాను? ఆ వెంకటపాలెం సంబంధానికెళ్తే పెళ్ళికూతురేమంది? పెళ్ళికొడుకు కావాలంటే పెళ్ళికూతుర్ని తీసుకొచ్చేరెవిటని నవ్వలేదూ? మీ అబ్బాయికి డాన్సు నేర్పించండి బాగుంటుందని అనలేదూ?" అంది.

ఆ దెబ్బతో రాఘవరావు మళ్ళీ నోరెత్తలేదు?

ఆ రకంగా 'విజయ' అనబడే ఆ లలనామణి మెడలో తాళికట్టి భర్తననిపించుకున్నాడు.

అయితే ఎంత ఆడతనంగా నడిచినా రాఘవరావుకి కూడ కొన్ని మగకోరికలున్నాయి.

'భార్యతో కలిసి వెన్నెలలో తిరగాలని. వేసవివస్తే మామిడిపళ్ళు తినలేకపోయినా పెళ్ళాం తలలో మల్లెపూలు వుండాలని....' ఇలాంటి చిరుకోరికలు చాలా వున్నాయి?

అయితే మొదటిరోజే అతని ఆశలు అడియాసలు చేసేసింది విజయ.




వరములు బలహీనత, వాతుదౌర్బల్యము, వీర్యనష్టము, ముఖదాంపత్య జీవితమునకు ఉత్తమ చికిత్స. ముఖవాలీధులు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

**Dr. B. H. HANUMANTHA RAO**
(Govt. Regd.)

ప్రతినెలా ఖమ్మం హోటల్ మయూరి (శేష్మహాల్ లాడ్జి)లో 23, 24, 25 తేదీల లోనూ నెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్ లో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

**ఆశా క్లినిక్**

విజయాటాకీసువద్ద విజయవాడ-2.




## చదువు

"పాపా ఇదేమిటో చదువమ్మా..." అన్నారు మాష్టారు పుస్తకం పట్టుకుని.

"మీరు చదవండి... అంది పాప

"నా కొచ్చులే... నువు చదువు..." అన్నారు మాష్టారు.

"నాకూ వచ్చు..."

"అయితే ఏదీ చదువు..."

"మీ కూ వచ్చు. నా కూ వచ్చు ఇంకెందుకు చదవడం?" అంది తెలివిగా పాప.

—డి. ఆర్. పుష్పలత (హైద్రాబాద్)

గదిలోకొచ్చి సిగుపడకపోగా గలగలా మాట్లాడం మొదలెట్టిన భార్యామణిని చూసి 'పెళ్ళాం మాటకారి' అని ముచ్చటపడ్డాడు రాఘవరావు. అయితే ఆవిడ 'ఎదురుగా వున్నది తన భర్తని. ఇది మొదటి రాత్రని' బొత్తిగా మరిచిపోయి. వాళ్ళ వీధిలో వున్న వాళ్ళ సంగతులు. వాళ్ళకున్న అప్పులు. రంకులు. అలవాటు తు.చ తప్పకుండా చెప్పడం మొదలెట్టింది. చెప్పి చెప్పి రాఘవరావు వంక చూసేసరికి అతను నిద్రమాత్ర లేసుకున్న మనిషిలా సొమ్మసిల్లి పడివున్నాడు.

ఆ విధంగా మొదటి రాత్రి మొదలయిన ఆచర్య రాఘవరావుకి దినచర్యయింది.

విజయ మొగుడికంటే రెండు గంటలు ముందే ఆఫీసు నుండి వస్తుంది. వస్తూనే వాళ్ళ వీధిని. వీధిలో వున్న మనుష్యుల్ని. మనుష్యులకున్న అలవాట్లుని ఆ అలవాట్లలో వున్న లోపాల్ని. దేనికదిగా గ్రహించి వాటిని విశ్లేషించి. వాటికొన్ని అలంకారాలు చేర్చి రాఘవరావురాగానే రికార్డు వేస్తుంది.

ఆఫీసుకి. నిద్రకుపోనూ మిగిలిన కొద్ది కాలాన్ని భార్య యిలా దుర్వినియోగం చెయ్యటం నచ్చని రాఘవరావు "ఊళ్ళో సంగతులు మనకెందుకు?" అని కసిరేడు ఓ రోజు.

ఆ కాస్సేపు చిన్నబుచ్చుకొనా భోజనం


# ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

## 8-7-1982 నుండి

### చందా వివరాలు

| | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 22-75 | 26-00 |
| 6 నెలలకు | 45-50 | 52-00 |
| 12 నెలలకు | 91-00 | 104-00 |

ప్రస్తుతపు చందాదారుల గడువు తేదీ కొత్త రేట్లను బట్టి సవరించబడును.

—సర్క్యులేషన్ మానేజరు
ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక
36 సరోజిని దేవీ రోడ్డు సికింద్రాబాదు-500003



### మ్యూజియం

"పెడిపినట్టుంది మ్యూ జి య ం" కోపంగా అన్నాడు మ్యూజియం ఆఫీసరు ఆయనకొత్తగా బదిలీఅయివచ్చాడు.

"అక్కడ మ్యూజియంలో నెపోలియన్ తల వుంది. ఇక్కడ లే దే ం ? ఒకటి తెప్పించరాదూ ?" అన్నాడా ఆఫీసర్ విసుగా,

—డి. ప్రభాకర్ (సికింద్రాబాద్)

దగ్గర మళ్ళీ మొదలెట్టిన పెళ్ళాం బోరు భరించేడు రాఘవరావు.

చివరికి అతనికో విషయం అర్థమయ్యింది పెళ్లాం గాలిపీల్చడం మానేసినా బ్రతగ్గలుగుతుందిగాని. యితరుల్ని ఆడిపోసుకోందీ బ్రతకలేదని.

దూరంగా ఎక్కడో పన్నెండు గంటలు కొట్టింది. ఎదురింట్లో దీపం ఆరింది. విజయ గడపమీద నుంచి లేచింది.

రాఘవరావు 'హమ్మయ్య' అనుకొని తలుపుగడియపెట్టేడు. విజయ తలలో పెట్టుకున్న జాజిపూలు వాడిపోయేయి.

రాఘవరావు ప్రాణం వుసూరుమంది.

'అర్థమైపోయి వేస్తు' అనుకున్నాడు.

విరాళగా అటు తిరిగి పడుకున్నాడు.

"ఏమండోయ్ ; ని ద్ర పో తు న్నా గా ?" భర్తని కుదిపింది విజయ.

"లేదు;" అన్నాడు చిరాకునణుచుకొంటూ.

"ఎదురింటావిడ తాగుతుంది "

భార్యమాటలకి ఉలిక్కిపడ్డాడు రాఘవరావు.

"ఏవిటి, మంచినీళ్ళా :" అన్నాడు వెటకారంగా.

విజయ మొగుడివేపు కోపంగా చూసి "మీకన్నీ హేళనే". అంది.

"పోనీ ఏం తాగుతుందో చెప్పరాదూ?" అన్నాడు.

"అదే, పాడు బీరో, విస్కీనో!" అంది చీదరింపుగా.

"నీకెలా తెలుసు? తాగేటప్పుడు చూసేవా?" అన్నాడు రాఘవరావు.

"ఛీపాడు! అయి చూసేటట్లుతాగుతారా?" అంది

"మరి తాగుతుందని ఎలా చెప్పగలిగేవ్!" క్రాస్ ఎగ్జామిన్ చేసేడు రాఘవరావు.

నే నక్కడ గడపమీదే కూర్చున్నాను కదండీ. ఫస్టు షో నుంచి వచ్చినట్లున్నారు. స్కూటర్‌లో పెట్టుకుని సీసాలు తెచ్చేరు. తర్వాత లోపల గ్లాసుల చప్పుళ్ళు నవ్వులు. అర్థం కాదేవిటి? ఆవిడ ఇంట్లో చీరకట్టదు తెలుసా. మాక్సీలు వేసుకుంటుంది. ఇద్దరూ తాగకపోతే ఇంటికి తెస్తారేవిటి?"

"ఆయన తాగటానికి తెచ్చుకున్నాదేమో. ఇంటికి తెస్తే ఇద్దరూ తాగినట్లేనా?" అన్నాడు రాఘవరావు.

"మీకేం తెలియదు. నేను బాగా కనిపెట్టే చెబుతున్నా. ఆవిడ కళ్ళు ఎప్పుడూ ఎర్రగా వుంటాయి. పైగా మొన్నోరోజు ఇన్నిసీసాలు అమ్మింది తెలుసా." అంది కళ్ళుతిప్పుతూ.

"పోనీలే, ఆవిడ సంగతి మనకి దేనికి? ఆవిడిష్టం, వాళ్ళాయనిష్టం. ఆవిడ మనగురించి ఆలోచించటం లేదుగా. మనకెందుకు ఆవిడ సంగతి. ఇంక పడుకో:" అని పక్కకి తిరిగి ముసుగు తన్ని పడుకున్నాడు రాఘవరావు.

* * *

"ఇంత ఆలస్యంగానా పనికి రావటం". పని పిల్లని చూసి కస్సు బుస్సులాడింది విజయ.

"ఏం సెయ్యమంటారండి? బానుమతమ్మ గోరింట్లో సేసేసరికి ఆలీసం అయిపోనాది". అంది పనిపిల్ల వాలుజడ ముందుకేసుకుని వయ్యారాలు పోతూ.

దాని చూపు కిటికీలో గడ్డం చేసుకుంటున్న రాఘవరావు మీద వుంది.

విజయ వెనక్కు తిరిగి చూసింది.

ఆ వెంటనే "పద్లే పోయి దొడ్లో గిన్నెల సంగతి చూడు!" అంది విసుగ్గా. అది నడుముని సాధ్యమైనన్ని మెలికలు తిప్పి వయ్యారంగా అడుగులేసుకుంటూ దొడ్లోకి నడిచింది.

"చూ సే రా. దాని జాణతనం." అంది విజయ కోపంగా.

"ఊ" అన్నాడు రాఘవరావు పరాకుగా.

"అది మీవైపే చూస్తోంది" అంది.

"చూడనీ" అన్నాడు చిరాగ్గా.


"అమ్మో! అమ్మో! అంటే మీకు ఇష్టమే నన్నమాట" విజయ గుండెలు బాదుకొంది.

"నీకెలాగూ నన్ను చూసే ప్రేముండదు. అందుకే ఆ డ్యూటీ అది తీసుకుందేమో" అంటూ విసుగ్గా చొక్కా తొడుక్కుని వీధిలోకి నడిచేడు రాఘవరావు.

బయటకి వెళ్ళిపోతున్న భర్తని ఆశ్చర్యంగా చూసింది విజయ. ఆ వెంటనే ఏదో గుర్తొచ్చినట్లు దొడ్లోకి నడిచి" భానుమతి గారింట్లో పని చేస్తున్నావా?" అంది పనిపిల్లతో.

పనిపిల్ల విజయవేపు చూడకుండానే "ఊ" అంది.

పిచ్చి —వి. వి. ఎస్. మూర్తి



"జీతం ఎంత?"

"యాభయి టిఫిన కాఫీ ఇస్తారు ఏడాదికో సీరి" అంది బడాయిగా.

"ఆ అమ్మ మంచిదేనా?" విజయ ఆగాగా అడిగింది,

"కానామంచిది. దేవత" పనిపిల్ల గర్వంగా చెప్పింది.

విజయ మనసులోనే మెటికలు విరిచింది. అయినా పైకి నవ్వుతూ "అయినా అప్పుడే ఏం తెలుస్తుందిలే" అంది.

"ఎందుకు తెలియదేటండీ. ఆ అమ్మ అప్పుడే ఓ సీరిచ్చినాది" అంది.

విజయకి మొహమ్మీద కొట్టినట్లయింది.

"పోదూ, దొంగమాటలు అప్పుడే ఎవరైనా చీర ఇస్తారా?" అంది గడుసుగా,

పనిపిల్ల కోపంగా చూసింది "అందరూ మీలాగే వుంటారేటండి. సంవత్సరం కాణ్ణించి పేతున్నా. ఓ పాతగుడ ఎగగను అంది.

విజయ ముఖాన నెత్తురు చుక్క లేనట్లు పాలిపోయింది. ఆ వెంటనే సర్రున లోపలికెళ్ళి పాత నైలెక్సు చీర తెచ్చి పనిపిల్లకి అందిస్తూ "తీసుకో, నీకే" అంది.

"ఇప్పుడెందుకు లెండి" అంది పనిపిల్ల మొగమాట పడ్తూ.

"ఫర్వాలేదు లేవే, తీసుకో అన్నట్టు భాను మతమ్మ యింటికొస్తుంటాడే ఆ నల్లటతను ఎవరు?" అంది.

పనిపిల్లకి విజయ హృదయం అర్థమయి పోయింది.

"ఆ అమ్మ అన్నగారంట"

"నిజమేనా?" విజయ నమ్మలేనట్లు అడిగింది.

"ఏమోనండి, నాకేటి తెలుస్తాది? ఆ మాట కొస్తే మీ ఇంటికొచ్చేవాళ్ళంతా నాకు తెలుసేటండి?" అంది తెలివిగా.

"ఈపూట భోజనం ఏమైనావుందా?" గుమ్మందగ్గర నిలబడి అడిగేడు రాఘవరావు.

భర్తమాటలకి ఈ లోకంలో కొచ్చిపడింది విజయ.

కూరచెయ్యలేదని అప్పుడామెకు గుర్తొచ్చింది.

తనూ ఆఫీసుకెళ్ళాలన్న సంగతికూడా అప్పుడే ఆమెకు తోచింది.

గబగబా చీరతీసుకుని బాత్రూంలోకి పరిగెత్తుతున్న భార్యనిచూసి ఉసూరుమంటూ ఉడకబెట్టిన బంగాళాదుంపలు వలుస్తూ కూర్చున్నాడు రాఘవరావు.

ఆవిధంగా వంటకూడ అతని పనుల్లో ఒకటిగా మారింది. అర్ధరాత్రివరకూ గేటుపట్టుకుని కనిపించినంత మేరవరకు కళ్ళార్పకుండా చూసే భార్యామణి ఏమనటంలేదు రాఘవరావు.

రుచిగా వంటచేస్తున్నాడు. శుచిగా వడ్డిస్తున్నాడు భార్య మోసుకొచ్చే విషయాల్ని మహదానందంగా వింటున్నాడు.

అడ్డుచెప్పటంలేదు. ఆదేం అని అనటంలేదు.

పనిపిల్లకూడ నాగాలు పెట్టకుండా వస్తోంది. రాఘవరావుకి సాయంచేస్తోంది.

గేట్లో కూర్చుని "ఏమండోయ్ ఒకమాట" అని భార్య పిలవగానే రాఘవరావు పరిగెత్తుతాడు.

విజయ గబగబా ఆరోద్దున వెళ్ళేవాళ్ళ గురించి ఏకరవు పెడుతుంది.

"అలాగా" అంటాడు రాఘవరావు ఆశ్చర్యంగా.

ఆతర్వాత మెల్లిగా ఇంట్లోకి జారుకుంటాడు.

* * *

అలవాటు ప్రకారం గేటెక్కి కూర్చుంది విజయ

ఇంతలో స్కూటర్ వచ్చి ఆగింది.

అతను స్కూటర్ కేస్‌లోంచి ఏదో కవరు బయటకుతీసాడు

విజయ చీకట్లో కళ్ళుచించుకుని ఏమైవుంటుందా అని చూస్తోంది. ఆవెంటనే "ఏమండోయ్ మాట" అంటూ రాఘవరావుని పిలిచింది.

అటునుంచి జవాబులేదు.


"అప్పుడే నిద్రపోయేరా మొద్దు నిద" తిట్టుకుంటూ లోపలికి నడిచింది.

రాఘవరావు మంచంమీద లేడు.

విజయ గాభరాగా నాలుగువేపులా చూసింది. అక్కడ బల్లమీద తాటికాయంత అక్షరాలతో విజయ అని రాసుంది. గబగబా ఆకాగితాన్ని చేతిలోకి తీసుకుంది,

"నేను వెళ్ళిపోతున్నాను. వెళ్ళిపోయేవాళ్ళు ఊరికేవెళ్ళిపోరు కాబట్టి నీ నెక్లేస్, గాజులు తీసుకుని మరీ వెళుతున్నాను. విజయా వాటిమీద నాకు మోజులేదు. కాని మన పనిపిల్లకిమాత్రం వాటిమీద చెప్పలేని మోజు. దాని మోజు తీర్చడం మగవాడిగా నాకు రివాజు కాబట్టి వాటిని తీసుకుని వెళుతున్నాను. నీకు మొగుడు తప్ప ప్రపంచంలో ప్రతిదీ కావాల్సిందే. కాబట్టి నువ్వంతగా బెంగపడవని నాకు తెలుసు. పోతే గీతే కాస్త నగలకోసం బాధపడ్తావేమో. ఇంకో ముఖ్యవిషయం ఏమిటంటే ఇన్నాళ్ళు నువ్వు ఇతరులమీద చెప్పుకుని కాలక్షేపం చేస్తున్నావు ఈ విషయంలో నువ్వు పడుత కష్టం నేను చూడలేకపోతున్నాను అందుకే నీకు సహాయం చేయాలనే ఉద్దేశంతో నేను పనిపిల్లతో వెళిపోతున్నాను. ఇక నుండిక నువ్వు ఇతరుల సంగతి వదిలేసి ... 'ఏమండోయ్ ఈ సంగతి

చెప్పకు —వి వి ఎస్ మూర్తి



విన్నారా? మా ఆయన పనిపిల్లతో చక్కా పోయేడనిచక్కగా చెప్పుకోవచ్చు ఏమంటావ్'

ఇట్లు
నీ మాజీ భర్త"

ఉత్తరంచదివి భోరుమంది విజయ.

ఆ వెంటనే ఏడుస్తూ వీధిలోకి పరిగెత్తింది.

రాఘవరావు వెళ్ళిపోయి ఆరు నెలలు గడిచింది. శుభ్రంగా మూడుపూటలాతిని రోడు కాపలాకాసి ఎప్పుడైనా మొగుడు గుర్తొస్తే ఓగాగంతీసి ఆనక నిద్రపోతుంది విజయ.

ఆఫీసులో ఎవరైనా కొత్తగా జాయినయితే వాళ్ళ సీటుకెళ్ళి పరిచయంచేసుకుని వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకుని తన మొగుడి సంగతిచెప్పి గుండెభారం తీర్చుకుంటుంది.

ఇంట్లో వున్నప్పుడుమాత్రం ఉండబట్టలేక ఏదైన చెబుదామని "ఏమండోయ్ ఒకమాట" అని అరిచి ఆనక రాఘవరావు లేనిసంగతి గుర్తొచ్చి కాస్త దిగులుపడుతుంది పాపం విజయ!

✱



# పాపాయికి అతి ఉత్తమమైనవి తల్లిపాలు

**పాపాయికి చనుబాలు ఎందుకు ఉత్తమమైనవి**

తల్లి పాలు పరిశుభ్రమైనవి, సూక్ష్మజీవులు లేనివి, పసి బిడ్డ జీర్ణ శక్తికి నూటికి నూరు పాళ్లూ అనువైనవి. వివిధ రోగాల పట్ల తల్లికి వుండే రోగ నిరోధక శక్తి చనుబాలద్వారా బిడ్డకు లభించటమే కాక, పాపాయి తల్లి ప్రేమనూ, రక్షణనూ కూడా అనుభూతి చెందుతాడు. అతడికి కడుపుకు సంబంధించిన బాధలూ, చర్మం పొక్కులు లేవడమూ కూడా సాధారణంగా రావు

**3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు**

మీ పాపాయియొక్క పెరుగుతున్న పోషణ అవసరాలు తీర్చేందుకు అతని ఆహారాన్ని మార్చాలి. పోషణ ఇచ్చేవీ, తేలికైనవీ, పుష్కలంగా ఐరన్ కలిగి ఉన్నవీ అయిన ఘన ఆహారాలను డాక్టర్లు సిఫార్సు చేస్తారు.

**డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?**

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆహారం ఫారెక్స్. దీనిలో కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, కాల్షియం ఫాస్ఫరస్, విటమిన్లు ఉన్నాయి. ఫారెక్స్‌లో పుష్కలంగా ఐరన్ కూడా ఉంది. అందుకే, పాపాయి సంపూర్ణమైన పెరుగుదల కోసం ఆదర్శవంతమైన ఘన ఆహారం ఫారెక్స్.




ఉచితం! "పాపాయి మొదటి ఏడాది పుస్తకం." కొత్తగా తల్లులైన వారు పిల్లల పట్ల తీసుకోవలసిన శ్రద్ధ గురించి సులభ రీతిలో వివరిస్తుంది. మీ ప్రతికోసం ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:
పి. ఒ. బాక్సు నం. 19119,
(FAR 213 B), ముంబాయి 400 025.

డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్
సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం.

CASGLF-11-203 TE